# అందరూ బాగుండాలి.. ఆరోగ్యవంతులుగా బతకాలి

- ఉచిత వైద్య శిబిరాలకు క్రమంగా పెరుగుతున్న ఆదరణ
- ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం చల్లగా ఉండాలంటూ దీవెన
- వైద్య శిబిరాల నిర్వహణను పర్యవేక్షించిన చెవిరెడ్డి లక్ష్మీ





తిరుపతి రూరల్, ఆగస్టు 12, మనం న్యూస్ : అందరూ బాగుండాలి... ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి.. అందులో నేనూ ఉండాలి అన్న లక్ష్యంతో చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ కుటుంబం చల్లగా ఉండాలంటూ నిండు మనస్సుతో దీవెనలు అందిస్తున్నారు.

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని రఘునాథ రిజార్ట్స్, అవిలాల, గాంధీపురం, చెర్లోపల్లి, పుదిపట్ల, వెంకటపతి నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న ఉచిత వైద్య శిబిరాల నిర్వహణను ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో జరుగతున్న రక్త సేకరణ, గుండె సంబంధిత పరీక్షలతో పాటు అక్కడకు వచ్చే ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న అల్పాహారం, భోజనం సదుపాయాలను పరిశీలించారు. వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని రక్త పరీక్షలకు సహకరించాలని, అలాగే అత్యాధునిక వైద్య పరికరాలతో చేస్తున్న గుండె పరీక్షల వల్ల గుండె పోటు నుంచి బయట పడే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడ జరిగే పరీక్షలు ప్రయి వేటు ల్యాబొరేటరీలలో చేయించుకోవాలంటే సుమారు రూ.3వేల వరకు ఖర్చు అవుతుందని, అలాంటిది ఉచితంగా చేయిసు ్తన్నందున ప్రతి ఒక్కరు వీలు కల్పించుకుని పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. రక్త పరీక్షలు పూర్తయిన తర్వాత మల్టీ స్పెషాలిటీ అసుపత్రిల నుంచి వైద్యులు వచ్చి వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రగిరి నియోజక వర్గం వ్యాప్తంగా జరిగే ఉచిత వైద్య శిబిరాలకు క్రమంగా ఆదరణ పెరగడంతో జనం కూడా తరలి వస్తున్నారు. పెద్ద పంచాయతీలలో మూడు నుంచి నాలుగు రోజులు, చిన్న పంచాయతీలలో రెండు రోజులు చొప్పున వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు.

## ప్రజాసేవే జీవిత పరమార్ధం

- షైన్ ఫౌండేషన్ అధినేత దైవ కటాక్షం



చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 12, మనం న్యూస్: ప్రజలకు సేవ చేయడంలోనే జీవిత పరమార్ధం దాగి ఉందని షైన్ ఫౌండేషన్ అధినేత దైవ కటాక్షం అన్నారు. శనివారం భాకరాపేట షైన్ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తిరుపతి సిఐ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జీవిత మానసిక వికాసానికి విద్య ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. విద్య తోనే ఎంతోమంది ఆయా రంగాలలో ప్రతిభ కనపరిచి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పేదరికంలో ఉన్న విద్యార్థులను ఆదుకునేలాగా వారికి తగిన ప్రోత్సాహకంతో ప్రోత్సహించడం వారి భవిష్యత్తుకు పునాది వేసినట్లేనని అన్నారు. విద్యా వైద్య ఆరోగ్య రంగాలలో సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పలువురికి సేవ చేయడం గొప్ప భాగ్యం అన్నారు. విద్యారంగంలో అనేకమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన భాకారాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ కరెస్పాండెంట్ జనార్దన్ రెడ్డికి షైన్ సంస్థ ఆధ్వర్యంలో సేవా రత్న అవార్డును అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యగౌరవ ప్రధమైన జీవితాన్నిస్తే, జ్ఞానము వ్యక్తిత్వ వికాసాన్ని పరిమళింప చేసి జీవిత పరమార్ధాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజాసేవ చేయడమే గొప్ప భాగ్యమని ఆయన అన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో మండలంలో టాపర్లు గా నిలిచిన ప్రతి విద్యార్థికి షైన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలతో మెడల్స్‌ను అందించడం స్ఫూర్తిదాయక మన్నారు. షైన్ సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలా అందిస్తానన్నారు. అనంతరం రాగ గీతిక శతక రచయిత్రి దానాసి ఉషారాణి సేవలు,పలువురు రచయితలు కవులుకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఆమెను శాలవాతో కప్పి సేవ రత్న అవార్డును అందించి అభినందిం చారు. ఈ కార్యక్ర మంలో షైన్ సంస్థ చైర్మన్ పాస్టర్ శైలేష్, రెవరెండ్ థామస్, మోటివేషన్ స్పీకర్ గురు శంకర్, సభ్యులు ఆదినారాయణ, హరి, శివ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సరకల్లు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతం





బంగారుపాలెం/తవణంపల్లి, ఆగస్టు 12, మనం న్యూస్: తవణంపల్లి మండల కేంద్రంలోని సరకల్లో సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు వైయస్సార్ పార్టీ పారిశ్రామికవేత్త సీనియర్ నాయకులు గురుకువారిపల్లి ప్రకాష్ రెడ్డితో పాటు మండల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మరియు గురుకువారిపల్లి ప్రకాష్ రెడ్డి ప్రతి గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలను అడిగి తెలుసుకుని సమస్య ఉన్న చోట సంబంధిత అధికారుల ద్వారా తెలియపరచి వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వములో సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని సంక్షేమ ఫలాలే ఈ రాష్ట్ర ప్రజ లకు భరోసానిస్తున్నదని ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజలకు దేవుడిచ్చిన ఒక వర మని ఒక అన్నగా మామయ్యగా తమ్ముడుగా ఒక నాయ కుడిగా సురక్షితమైన పరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతు న్నారని 2024 లో కూడా దేవుని ఆశీస్సులు ప్రజల చల్లని దీవెనలతో జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రిగా కొనసాగ డానికి మనమందరం భరోసానిచ్చి అండగా నిలవాలని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీతా హరిరెడ్డి మండల కన్వీనర్ సిద్దాంపల్లి హరిరెడ్డి జడ్పిటిసి భారతిమధు కుమార్ వైస్ ఎంపీపీ శోభ బాబు రెడ్డి పట్నం ప్రతాపరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీనియర్ నాయకులు గాంధీబాబు సురేష్ బాబు రెడ్డి పరమేశ్వర్ రెడ్డి రమణారెడ్డి రవిరెడ్డి ఎంపీటీసీలు ధనంజయ రెడ్డి డేవిడ్ గీత సుధాకర్ , హరీష్ వైసీపీ నాయకులు శరత్ రెడ్డి జగన్నాథరెడ్డి సుఖేష్ రెడ్డి సుజిత్ రెడ్డి పాలాక్షి రెడ్డి ముత్తుకూరు ప్రకాష్ బాబు రెడ్డి సందీప్రెడ్డి గిరి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి కోదండ. సర్పంచులు మండల అధికారులు ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ సచివాలయ సిబ్బందులు తవనం పల్లి అంబేద్కర్ కమిటీ సంఘం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా దూసుకెళ్తున్న తెలుగుదేశం పార్టీ సైకిల్ యాత్ర



శాంతిపురం, ఆగస్టు 12, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం లో మండలాల వారీగా నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర శాంతిపురం మండలంలో శుక్రవారం ప్రారంభమై తెలుగు తమ్ములతో గ్రామ గ్రామాన ప్రజలకు అభివాదం తెలుపుతూ ఉత్సాహంగా సైకిల్ యాత్ర నిర్వహించారు. మరలా 12.8.2023 వతే దీ శనివారం ఉదయం 9-30 గంటలకు శాంతిపురం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అదే ఉత్సాహంతో అక్కడ నుండి బయలుదేరి మొదటగా గడ్డూరు నుంచి బోయినపల్లి మీదుగా వెంకటేపల్లి, సోగడబల్ల, అనికెర క్రాస్, బెండనకుప్పం,ఎస్ గొల్లపల్లి, కోనేరుకుప్పం, కెటి పల్లి, రాళ్లబూదుగూరు, సోలిశెట్టిపల్లి, గేసికపల్లి పెద్దూరు, సి బండ పల్లి వరకు నిర్వహించి రాత్రికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు తమ్ముళ్ల నేతలు బస చేసారు. గ్రామాలలో సైకిల్ యాత్రలో భాగంగా నాయకులు అక్కడక్కడ గ్రామాలలో మాట్లాడుతూ చంద్రబాబు పాలలోని రాష్ట్రం అభివృద్ధి ప్రజలకు మేలు జరిగిందని ఇప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందని ఈ రాక్షస పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందులను పడుతున్నారని ఈసారి జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుస్తుందని కుప్పంలో చంద్రబాబు నాయుడు ను లక్ష ఓట్ల మెజారిటీతో మనమందరం గెలిపించుకోవాలని నేతలు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, త్రిలోక్, సత్యేంద్ర శేఖర్, మని, వెంకటేష్, శాంతిపురం మండలం కార్యదర్శి పి వి నాగరాజు, మాజీ వైస్ ఎంపిపి ఉదయ్ కుమార్, గోపాల్, ఆర్ ఎస్ మనీ, విజయరామిరెడ్డి, బసవరాజు, రుద్రప్ప, చలపతి, జయరాజ్, కుమార్, గోవిందరాజులు, చంద్ర, మురళి, ఫారుక్, రామప్ప,అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ, మరియు పలువురు ముఖ్య నేతలు యూనిట్ ఇన్చార్జులు యువత ఐటిడిపి మహిళా మండల అనుబంధ సంఘ అధ్యక్షులు కార్యకర్తలు మాజీ ప్రస్తుత సర్పంచ్లు, ఎంపీటీసీ లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్సీ



కుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి మంకలదొడ్డికి చెందిన లేట్ నితీష్ కుమారుడు వివేకానంద అనే పిల్లవాడు స్కూల్ కి వెళ్తుండగా చెక్ డ్యాం దాటుతూ ప్రమాదం జరిగి చనిపోవడంతో ఆర్థిక సహాయం ద్వారా లక్ష రూపాయలు, రామ కుప్పం మండలానికి చెందిన బి పి అనూష కూతురు బి ఆర్ ప్రకాష్ అనే వాలంటీర్ కరోనా వచ్చి చనిపోవడంతో ఆర్థిక సహాయం ద్వారా 50 వేల రూపాయలు, శాంతిపురం మండలం, సొన్నేగానిపల్లి పంచా యతీ, నాయనపల్లి గ్రామానికి చెందిన శ్రావణి తండ్రి లేట్ మంజునాథ్ అనే ఈమె భర్త మెదడుకి సంబందించిన వ్యాదితో చనిపోవడంతో ఆర్థిక సహాయం ద్వారా 50 వేల రూపాయలు ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ చేతుల మీదుగా చెక్ లను అందించడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మురుగేష్ , శాంతిపురం మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి , సర్పంచులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో చిరుత దాడిలో చిన్నారి మృతి చెందడం విషాదం

- తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి, ఆగస్టు 12, మనం న్యూస్: తిరుమలలో విషాదం చిరుత దాడిలో చిన్నారి మృతిపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మార్గంలో తిరుమల కొండకు కాలినడకన వెళ్తున్న ఆరేళ్ళ చిన్నారి లక్షిత చిరుత దాడిలో మృతి చెందడం అత్యంత విషాదకరం. క్రూర జంతువు కూతురిని లాక్కెళ్లిపోతే ఆ బాధ వర్ణనాతీతం. పాప తల్లిదండ్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. కొద్దిరోజుల క్రితం చిరుత దాడిలో బాలుడు గాయపడ్డ ఘటన జరిగింది. ఈ కారణంగా అయినా టీటీడీ మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఈ ఘోరం తప్పేది. అధికారులు సమర్థవంతమైన ప్రణాళికతో వ్యవహరించి, తగు రక్షణతో భక్తుల భయాన్ని తొలగించాలి. తిరుమల కొండపై తీవ్ర విషాదం నెలకొంది. అలిపిరి కాలినడక మార్గంలో చిరుత దాడిలో ఆరేళ్ల బాలిక మృతి చెందింది. శుక్రవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో చిన్నారి లక్షిత సహా కుటుంబ సభ్యులు కాలినడకన శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చిన్నారి లక్షిత సహా కుటుంబ సభ్యులు కాలి నడకన శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. రాత్రి 7:30 గంటలకు లక్ష్మీనరసింహస్వామి గుడి వద్దకు చేరుకున్నారు. ఇంకో గంట సమయం ప్రయాణిస్తే తిరుమలకు చేరుకుంటారనగా.. ముందు వెళ్తున్న చిన్నారిపై ఒక్కసారిగా చిరుత దాడి చేసింది. కుటుంబసభ్యులు భయంతో కేకలు వేయడంతో అడవిలోకి ఈడ్చుకెళ్లింది. దీంతో పోలీసులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అయితే, రాత్రి సమయం కావడంతో గాలింపు చర్యలు చేసేందుకు వీలు పడలేదు. ఇవాళ ఉదయం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కొద్ది దూరంలో బాలిక మృతదేహాన్ని గుర్తించారు. తొలుత ఎలుగు బంటి దాడిలోనే బాలిక మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే,చిరుత దాడిలోనే చిన్నారి మృతి చెందినట్లు పోస్టు మార్టం రిపోర్టులో తిరుపతి రుయా ఆస్పత్రి వైద్యులు నిర్ధరించారు. అనం తరం బాలిక మృతదేహా కుటుంబసభ్యులకు అప్పగించారు. మృత దేహాన్ని బాధితుల స్వస్థలం నెల్లూరు జిల్లాలోని పోతిరెడ్డిపాలేనికి తరలిం చేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. చిన్నారి లక్షిత ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

## బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు ఘన స్వాగతం



గుర్రంకొండ, ఆగస్టు 12, మనం న్యూస్: బిజెపి జాతీయ కార్యదర్శి మరియు ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబార్ ఇంచార్జ్ బెంగుళూరు నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళుతూ గుర్రకొండలో ఆగుతారన్న సమాచారం తెలుకొన్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆత్మీయులు సత్యకుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అతను మాట్లాడుతూ ఈ నియోజకవర్గ కార్యకర్తల కు ఎటువంటి సమస్యలు ఉన్నా అవి అధిష్టానానికి తీసుకెళ్లి పార్టీ కార్యకర్తల సమస్యలు పరిష్క రించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పార్టీ అన్నివిధాలా మన కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తరిగొండ ట్.సి.రెడ్డెన్న, గౌరీ హోటల్ శ్రీనివాసులు, టి.రామ కృష్ణ, ప్రతాప్ రెడ్డి, రామాంజులు, భారత్ చౌదరి, ఆదినారాయణ, బాలాజీ, పురుషోత్తం, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ననియాల ఎకోటూరిజంలో ప్రపంచ ఏనుగుల దినోత్సవం



రామకుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్ : రామకుప్పం మండలంలోని ననియాల ఎకోట్టురిజం స్థావరంలో శనివారం ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని అటవీ అదికార్లు ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ననియాలా ఎకో టూరిజం వద్ద ఉన్న రెండు ఏనుగులకు పూజలు నిర్వహించారు ప్రతి ఏటా ఆగస్టు 12 వతేదిన ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అటవీ అధికార్లు తెలియజేశారు ఈప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని 2011 సంవత్సరం తాయిలాండ్ లోని ఎలీపెంట రీ ఇంట్రడక్షన్ పౌండషన్ సెక్రెటరీ జనరల్ శివపోర్నియ దర్ధరానంద్ రూపొందించారు ఏనుగుల సంరక్షణ రానురాను తగ్గిపోవడానికి కారణం అటవీ విస్తీర్ణం తగ్గి పోయింది మానజాతి పెరుగుదలే కారణమని కొందరు బావిస్తున్నారు అడవులు పెంపుదలతో వన్యమృగాలు పెంపుదల పచ్చదనం వాతావరణ కాలుష్య నివారణ వర్షాలు రావడం వంటి ఎన్నో ఉపయేగాలు ఉంటాయాని అధికార్లు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఏఫ్. ఆర్వో వై. సి రెడ్డి, ఏఫ్ ఎస్. ఓ ఎన్ బాబూప్రసాద్, డి. ఆర్వో డి. కృష్ణప్రసాద్, సి. పుల్లయ్య సిబ్బంది ఎకోటూరిజం సిబ్బంది

## వినాయక స్వామి వారి సన్నిధిలో విజయవాడ సీఆర్డీఏ కమిషనర్



కాణిపాకం, ఆగస్టు 12, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని దర్శించుకున్న విజయవాడ సిఆర్‌డిఏ కమిషనర్ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఏఈఓలు కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణపై ఆర్డీఓకి అప్పీలు




రామకుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్ : రామకుప్పం మండలం 89 పెద్దూరు గ్రామపంచాయితీ 6 వవార్డు సభ్యులు సెల్వం, మణికంఠ నామినేషన్ల తిరస్కరణ పై తెదేపా నేతలు శనివారం కుప్పంలో ఆర్డీఓ శివయ్యను కలిసి అప్పీలు పత్రాలు అందజేశారు. తమ అభ్యర్థుల నామినేషన్‌లను తిరస్కరించినందుకు, ఎన్నికల అధికారి చూపిన కారణం సహేతుకంగా లేదన్నారు. దీనిపై ఎన్నికల అధికారిని వివరణ తీసుకుంటానని ఆర్డీఓ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో బాటు టీడీపీ కుప్పం ఇంచార్జ్ మునిరత్నం, నియోజకవర్గం సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, చంద్రబాబు పీ ఏ మనోహర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణాచారి, పార్టీ రామకుప్పం మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, నేతలు రామమూర్తి, జయశంకర్, కన్నన్, మనోహర్, సత్తి తదితరుల పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



కుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్: : కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాడు పి ఈ ఎస్ మెడికల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతినెల రెండవ శనివారం నాడు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా. ఎ. మహేష్ తెలిపారు. కుప్పంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. అందులో భాగంగానే శనివారం నాడు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, కుప్పం ప్రాంతానికి దగ్గరలో ఉన్నటువంటి ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలను చేయించుకున్నారని, అందులో 30 మందిని శస్త్ర చికిత్సకు పి ఈ ఎస్ వైద్యులు సిఫార్సు చేసినట్లు మహేష్ తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మధ్యాహ్న భోజనాన్ని స్థానిక కేసి ఆసుపత్రి వారు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మొదటి వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, కోశాధికారి పిజి సెల్వం, డైరెక్టర్లు శివ, లెనిన్,కృష్ణమూర్తి, చంద్ర ప్రకాష్, చరణ్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల లియో లయన్స్ క్లబ్ విద్యార్థులు , పి ఈ ఎస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

